గృహలక్ష్మి

శైలకుమారీ సుమతీ బృందా
నాథుని సేవామహిమనె కాదా
సౌఖ్యము జెంది రిలా॥ బాధా॥
ఎంతటి బాధకు గురికానీ
ప్రాణమైన పోవలసిన పోనీ
సతికీ నాథుని సేవ ధర్మము - భారత-
సతికీ నాథుని సేవ ధర్మము బాధా॥

రాధ - పద్యం ★

నా ప్రేమమే నిధానమ్ముగా భావించు
ప్రాణనాథుని యెడబాపినావు
నను కళ్లలో జెట్టుకుని భాగ్యలక్ష్మిగా
చూచు మామను మంటగలిపినావు
నిత్యకల్యాణమ్ము పచ్చతోరణముగా
నెసగు నింటను నిప్పు బెట్టినావు
కడుపులోపలి చల్ల కదలకుండ సుఖించు
మ మ్మిస్థితికి గొనివచ్చినావు



# గృహలక్ష్మి

దర్శకుడు
హెచ్. యం. రెడ్డి

| సంగీతము | కవి |
| --- | --- |
| ప్రభల సత్యనారాయణ | యస్. వి. రాఘవాచార్య |

| ఛాయాగ్రహణం | శబ్దగ్రహణం | లెబొరేటరీ |
| --- | --- | --- |
| రామనాథ్ | శేఖర్ | రామస్వామి |

| సహాయదర్శకుడు | నిర్మాణ నిర్వాహకుడు |
| --- | --- |
| తంగిరాల హనుమంతరావు | డి. యల్. రామచంద్రన్ |

స్టూడియో : కార్తికేయ ఫిలిమ్సు

## నటీనటులు

కన్నాంబ —రాధ

కాంచనమాల —మాధురి

కుమారి సరళ —శాంతి

కుమారి రోహిణి —రోహిణి

కాంతమ్మ —మాణిక్యం

అంజనీబాయి —గంగ

రామానుజాచారి —డాక్టరు కృష్ణ

నాగయ్య —గోపీనాథ్

గౌరీపతిశాస్త్రి —ప్రచండశాస్త్రి

సుబ్బారావు —రాంలాల్ సేట్

యం. సి. రాఘవన్ —విశ్వాసరావు

కోటీశ్వరరావు —రామారావు

డొరస్వామి —క్రౌన్ ప్రాసిక్యూటర్

హనుమంతరావు —ముద్దాయి వకీల్

నాగభూషణం —న్యాయమూర్తి

అప్పలస్వామి —మార్వాడీ గుమాస్తా

జగదీశ్ —పోలీస్ ఇన్‌స్పెక్టరు

రామారావు —కాంపౌండర్

వేంకటేశ్వర్లు —కోర్టు అమీనా

అజీజ్, సుబ్బారావు —పోలీసులు

దొరసామిరాజా —కోర్టు జ్ఞ

---

*Settings Furnished by:—*

SPENCERS & Co., LTD., MADRAS.

## కథాసంగ్రహము

ఆనందమయమైన సంసారంకంటే స్వర్గంలేదు. కాని ఆ స్వర్గసౌఖ్యాన్ని భగ్నంచేయటానికి ఎందరో సైతానులు కాచుకుని వుంటారు.

కోటీశ్వరుడైన రామారావు కొడుకు డాక్టరు కృష్ణరావు అనురూపవతి అయిన గృహలక్ష్మి, రాధతో సంసారం చేస్తున్నాడు. ఆదంపతుల జీవనం పేర్లకుతగినట్టు రాధాకృష్ణులలాగే వెళ్లిపోతూంది. రాధ సహోదరుడు గోపీనాథుడు హరిజనసేవాసమితికి కార్యదర్శి. ఒకరోజున ఆ ఆశ్రమసహాయార్థం భరతనాట్యప్రదర్శనం ఏర్పాటుచేసి బావను అధ్యక్షతవహించడానికి ఆహ్వానిస్తాడు.

భరతనాట్య ప్రదర్శనంచేసిన మాధురి అనే నట్టువరాలూ ఆమెతల్లి మాణిక్యమూ డాక్టరు కృష్ణరావును తమవలలో వేసుకోడానికి వూహిస్తారు. డాక్టరుగారింట్లో పౌరోహిత్యంచేస్తున్న దరిద్రబ్రాహ్మణుడు కడుపుకక్కుర్తికి మాధురికుట్రలో చేరతాడు.

ఒకరోజు మాధురి జబ్బుగావున్నదన్న నెపంతో ఆసుపత్రికి వచ్చి డాక్టరు కృష్ణరావు ధైర్యాన్ని పరీక్షిస్తుంది. మరునాడు డాక్టర్ను తన యింటికి రప్పించి తనవలలో వేసుకుంటుంది. అన్నిరకాలా ఆతణ్ణి పతితుణ్ణి చేస్తుంది.

అదేరోజు డాక్టరు కూతురు రోహిణి పుట్టినరోజు పండుగ. ఆరోజు రాత్రి చాలా ప్రొద్దుపోయి డాక్టరు యింటికివచ్చినప్పుడు రాధ అతడు త్రాగినట్టు తెలుసుకుంటుంది. డాక్టరు తన తప్పిదానికి విచారపడి మళ్లీ మాధురి గడప తొక్కడు.

అందుమీద మాధురి మళ్లీ డాక్టరును సముద్రతీరంలో సమీపించి మాయపుచ్చి తనయింటికి తీసుకుపోతుంది. ఆరోజుతో పూర్తిగా డాక్టరు ఆమెకు దాసుడైపోయి యింటినీ యిల్లాలినీ చూడడు.

డాక్టరుచేతులోవున్న డబ్బు అయిపోయినందున అప్పులు చేయడం ప్రారంభిస్తాడు. మాధురిప్రేమకోసం పాతరలాడుతూన్న రాంలాల్ సేట్ చేత శాస్త్రి డాక్టరుకు అప్పు ఇప్పిస్తాడు. తక్కువ మొత్తాలిచ్చి హెచ్చు మొత్తాలకు నోట్లు వ్రాయించుకుంటాడు.

మద్యపానం మాని ఆదర్శగృహస్థు కావలసిందని గోపీనాథుడు బావకు హితబోధచేస్తాడు. కాని డాక్టరు వినకపోగా అతణ్ణి చెంపమీద కొడతాడు. కృష్ణరావు దుష్ప్రవర్తన యింటిల్లపాదికీ తెలుస్తుంది.

క్రమంగా డాక్టరు త్రాగుబోతుదనం పైఅధికారులకి తెలిసి అతణ్ణి ఉద్యోగంలోనుంచి బర్తరఫుచేస్తారు. అంతటితో డాక్టరు నిరంకుశుడై బహిరంగంగా త్రాగడం ప్రారంభిస్తాడు.

ఒకరోజు నడిరాత్రివరకూ భర్త రాలేదని రాధ విచారపడుతుండగా తప్పదాగి కృష్ణరావు ఇంటికివచ్చి భార్యను కొడతాడు. మేడమీద నిద్రపోతున్న రామారావు క్రిందికివచ్చి కొడుకును యింట్లోనుంచి వెళ్లకొడతాడు. బ్రాందీమత్తున తండ్రిని దూషించి డాక్టరు మాధురియింటికి వెళ్లిపోయి మళ్లీ యింటికి రాడు.



తరువాత రామారావు పూర్తిగా మంచంపట్టి చావసిద్ధమై కొడుకును చూడాలంటే భర్తను పిల్చుకురావడానికి రాధ మాధురియింటికి వెళ్లుతుంది. కృష్ణరావు రాధను కొరడాతో కొట్టిపంపుతాడు. రామారావు స్వార్జితమైన యావదాస్తినీ పిల్లలకు వ్రాసిచ్చి, ఆఫీసు మేనేజరు విశ్వాసరావును అట్టర్నీగా నియమించి మరణిస్తాడు.

ఈ సంగతి పత్రికల్లో చదివి మార్వాడీ, శాస్త్రి కంగారుపడతారు. ఏవిధంగానైనా బాకీ వసూలుచెయ్యడానికి నిశ్చయించుకుంటారు.

విశ్వాసరావు రాధతోసంప్రదించి డాక్టర్ను ఇంటికి పిల్చుకు రావడానికి మాధురియింటికి వెళతాడు. ఆసమయానికే మార్వాడీ బాకీ వసూలుకు మాధురి యింటికి వెళతాడు. ఈ సమావేశంలో సంభాషణ ముదిరి విశ్వాసరావు మాధురిగొంతు నులుముతాడు. డాక్టరు కృష్ణరావు విశ్వాసరావుపై రివాల్వరు విసురుతాడు. శాస్త్రి సలహామీద మార్వాడీ ఆ రివాల్వరు తీసుకుని విశ్వాసరావును కాలుస్తాడు. పోలీసులు ఈ కుట్రదారుల కపటసాక్ష్యంమీద డాక్టర్ని అరెస్టుచేయబోతూండగా డాక్టరు తప్పించుకుని రాధదగ్గరకు పోయి క్షమాభిక్షకోరతాడు. అంతలో పోలీసులాతన్ని అరెస్టుచేస్తారు.

బాకీదార్లు డాక్టరుఆస్తిని స్వాధీనపరుచుకుని రాధనూ, పిల్లల్నీ యింట్లోనుంచి వెళ్లగొడతారు. మారుమూలపల్లెలో ప్రచారంచేస్తున్న గోపీనాథుడు చెల్లెలికివచ్చిన ఆపత్తు పత్రికల్లోచదివి పట్నానికివచ్చి ఆశ్రమంలో రాధని కలుసుకుని ముందుకార్యక్రమం నిర్ణయించుకుంటారు.

కోర్టులో విశ్వాసరావు ఖూనీకేసు విచారణకువచ్చి డాక్టర్ని సెషన్సుకు కమిట్ చేస్తారు.

దుష్టచతుష్టయానికి ఆస్తిపంపకందగ్గర తగాదావస్తుంది. మార్వాడీ ఖూనీ కేసు పూర్తిపరిష్కారంకానిది డబ్బు రవ్వంతకూడా యివ్వనని తలాయిస్తాడు. సెషన్సుకోర్టులో కేసు విచారణకువస్తుంది. జూరీ డాక్టరు దోషి అని నిర్ణయిస్తారు. తీర్పు మరునాటికి వాయిదాపడుతుంది.

తన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనందుకు గోపీ విషాదపడతాడు. రాధ ఆమెకు సహజమైన దైవవిశ్వాసంతో, సత్యదీక్షతో మహాత్మాజీప్రతిమ ముందు సాగిలపడి ఆత్మశక్తి ప్రసాదించమని బతిమాలుతుంది. మాధురిని బతిమాలితే లాభం కలుగుతుందని వెళ్లుతుంది. కాని వారు ఆమెను కొట్టి మేడమీదినుంచి నెట్టుతారు. కిందపడగానే ఆమె ఉన్మాదిని అవుతుంది.

గోపీనాథుడు ఆశ్రమంలో రాధ కన్పించనందువల్ల ఆమెను వెతుక్కుంటూ బయలుదేరతాడు. రాధ సత్యాన్నీ దేవుణ్నీ వెతుకుతూ బజారులలో పరుగులెత్తుతుంది. మార్వాడీకోసం మాధురి కోర్టుకువస్తూవుండగా ఆమె కారు క్రౌన్ ప్రాసిక్యూటరు కారుతో ఢీకొన్నందున మాధురికి చచ్చేదెబ్బలు తగులుతవి. న్యాయమూర్తి తీర్పు చెప్పబోతూండగా మాధురిని ప్రాసిక్యూటరు కోర్టులోకి తీసుకునివస్తాడు. మాధురి కోర్టులో హత్యారహస్యం బయటపెట్టుతుంది. న్యాయమూర్తి చకితుడై రాధ సౌశీల్యాన్ని ప్రశంసించి డాక్టర్ని విడుదలచేస్తాడు. అంతకుముందే కోర్టుకు హాజరైవున్న గోపీనాథుడు రాధాకృష్ణులను హరిజనాశ్రమానికి తీసుకుపోతాడు.

రాధాకృష్ణులు హరిజనాశ్రమంలో ఆశ్రమవాసులతో కలిసి తమ విజయానికి గాంధిజీని స్తుతిస్తారు.

> ఈ పుస్తకంలో నక్షత్రం గుర్తువేసిన పాటలు, పద్యాలు హిజ్‌మాస్టర్ వాయిస్‌వారి గ్రామఫోను రికార్డులలో దొరకును.

The owner of this Book is Malladi Narasimhamurty Guntur

# పాటలు-పద్యాలు

## రాధ - పాట ★

యశోదానందన దీనశరణ్యా
గోపీమనోహర శౌరీ
నీ దయలేకా నిలువగలరే
దేవాదిదేవులుగానీ
హే యోగానందా మాధవా
రాసలీలాలోలా
రాధాప్రేమాధారా
గీతాబోధామోదా
నీ పదభజనా నా కొసంగుము
జలజనయనా శౌరీ॥ యశోదా...

రాధ - పాట

నేడేకాద వైవాహికానందవేళ - అహ
శిశుకోటియే ప్రేమఫలములు॥ నేడే
సుమధుర మంగళగీతితో నే
జననిజీవఫలము గనియెదా। నేడే॥

బృందగానం ★

వందే వందే భారతమాతా
వర్ణవిభేదము కల్పితమైనా
అందరు మానవు లొకటేఅయినా
మాకీ కర్మము తప్పదిదేలా
ముస్లిం హిందూ హరిజనమాతా
సమ స్త్రజగతీగీతా మాతా॥ వందే॥
సహోదరా...
సహోదరా...
సహోదరా దీక్షను గైకోరా
మాలలమేలుకు ప్రాణములీరా





దాస్యవిమోచన మార్గమిదేరా
హరిజనసేవా హరిసేవేరా
అవశ్యకరణీయం బిదియేరా॥ వందే

మాధురి - పాట

మాధవ దరిసెనమీరా రారా
ఆడెద నీతో పాడెదరా నే॥ మాధవ॥
పరాకా కనరా నా మొరా వినరా
కన్నులవిందుగ గనరారా మాధవ॥

గోపీనాథ్-పద్యం

ఉత్తమకులాల దుర్ణయమ్ములకు లొంగి
మీరు తలయెత్తరాని దుస్థితి గతించె
విశ్వభారతి మధురస్వాగత మొసంగ
యుగమహాపురుషుండు మహాత్మగాంధి
మీదు సంస్కారమునకయి నడుముగట్టె
లెండు! మీ భాగ్యరేఖల దిద్దుకొనగ.

గోపీనాథ్ - పాట ★

లెండు భారతవీరులారా
నిదుర లేవండోయ్! మీరూ నిదుర
ఇల్లువళ్లూ కూలదోసే
కల్లు మానండోయ్ బాబూ
కళ్లు తెరవండోయ్॥ లెండు॥
కుడువ కూడూ తొడుగ వలువా
లేని పిల్లలగోడు చూచీ
నిలువునీరౌ సతిని గాంచీ
తాగకండీ-మీరు తాగే
కల్లదివారి రక్తమె సుండీ॥ లెండు॥
బీదల పీల్చి తినే మహమ్మారీ
ప్రభువులు కొల్చుసనే పింజారీ
దేశదరిద్రతకే రహదారీ
పానపిశాచమూ పారదోలీ
భారతకీర్తిని నిల్పగ రండూ॥ లెండు॥





మాధురి - పాట ★

బిగికౌగిట జేర్పగ రారా
మధురాధరసుధ నిడి పోరా
మారాకారా రారా॥ బిగికౌగిట॥
ఆటలలోన రాధికకన్న
జాణనవుదునురా- నేనూ- నెరా
తేనియ లేలా పానీయమేలా
లేదా ప్రేమసుధా, నాథా॥ బిగికౌగిట॥
బిగి కౌగిట జేర్పగ రారా
నవయౌవనఫల మొసగెదరా
నవజీవనఫల మిదియేరా
ననుకౌగిట జేర్పగరారా॥ బిగికౌగిట॥

రాధ - పాట ★

సగము రాత్తిరి అయ్యెనే
జగము కన్నులుమూసెనే - నాథా
కానవా, పూనవా కరుణను॥ సగము॥

రోహిణి కలలోని రోదనా
మామ కంధోయిలో వేదనా
నీదు ప్రియురాలి తీపైనచూపుల
తాపము బాపగ రావా
మరచితే, విడచితే, ప్రియవిభో॥ సగము।

శాస్త్రి - పాట

మాయావిలాసినులూ మాయావిధనికులూ
ఉన్నంతకాల మిలా నాకేమికొరత
నన్జూచి నవ్వినను నాకేమికొరత॥ వేదాంత।

గోపీనాథ్ - పాట ★

రాధా! అభాగ్యసోదరీ !!
ఇటులైతివా
నీదుసుఖమే సదా
గని ముదమ్మగొనా
దుర్విధీ వేడికంటూ
గనియేగదా





వాపోవ ఫలమేమి
ధైర్య మూనుమా
సుఖదాయి హరిసేవ
మదిగొనుమా
మంగళకర నీ పదభజనా
బహుళవినతజనసుఖదమటా - భవ
దమలచరణమధురతులకు - నీ
కరుణాలవ మిడవా-తోడ్పడవా
రాధాసనాథ మాధవా॥

గోపీనాథ్ & శాంతి - పాట ★

బాధాసహనమే సతీత్వము బాధాసహనమే
బాధలకోర్చి సాధన జేసీ
సంసారాంబుధి నీదినవారే
ఆతారకమా కీర్తిగాంచిరి॥ బాధా।